



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

మంగళవారం | 8 జులై 2025




## మామిడి రైతులను ఏం చేద్దామని ఈ పర్యటన జగన్..!

- -దగాకోరు జగన్‌ను నమ్మకండి
- -౽ ఏళ్లలో పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం
- -130 కోట్లు కేంద్రం నుంచి తీసుకొచ్చి రైతులను ఆదుకుంటాం
- -ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేస్తాం
- -రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం
- -మాజీ సిఎం జగన్‌పై ఫైర్ అయిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అధికారంలో ఉన్నప్పుడు ఏ నాడు మామిడి రైతులను పట్టించుకోని జగన్ ఈ నాడు మామిడి రైతులను ఏం చేద్దామని చిత్తూరు జిల్లా బంగారుపాళెంకు వస్తున్నావని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఫైర్ అయ్యారు. సోమవారం నాడు మండిపల్లి భవన్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి రైతులను పరామర్శించడానికి వస్తుంటే వేలాది మంది కార్యకర్తలు, 1810 వ్యాన్లు, 2230 బైకులు అవసరమా జగన్ అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత తప్పుడు రాజకీయాలు చేయలేదన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికిచేర్చిన ఘనత చంద్రబాబు మిగతా 2లో



## పేదలకు కూటమి ప్రభుత్వమే అండ

- చిరు వ్యాపారులతో చమర్తి మాట మంతి
- ఈ ప్రభుత్వమే మేలు అంటున్న చిరు వ్యాపారులు,
- చమర్తి కి ఘన స్వాగతం పలికిన సానిపాయి తెలుగు తమ్ముళ్లు.
- కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించిన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు


2లో

## జరికోన మడుగులో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

- -వెలికి తీసిన అగ్నిమాపక సిబ్బంది
- - శవ పరీక్ష నిమిత్తం రాయచోటి ఆసుపత్రికి తరలింపు

2లో







## దొంగ నోట్లు ముద్రించే ముఠా అరెస్టు

- - 500 ముద్రణ కలిగిన 735 దొంగ నోట్లు స్వాధీనం
- - 10 మంది నిందితులు అరెస్టు
- - మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

2లో



# ఘనంగా మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు

## - సంబరాలు చేసుకున్న ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ నాయకులు

బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు,ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం పట్టణం జ్యోతి చౌక్ నందు ఘనంగా జరిగాయి.ఎమ్మార్పీఎస్ నాయకుడు భవాని వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు పెద్దఎత్తున ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు హాజరయ్యారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,జెండా ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా భవాని వెంకటేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి,అనక కష్టాలు,కేసులను ఎదుర్కొని ఎట్టకేలకు వర్గీకరణ సాధించి మాదిగలకు కానుకగా ఇచ్చారని కొనియాడారు.ఏబిసిడి వర్గీకరణ ఫలాలు మాదిగలంతా అనుభవించాలని ఆయన పిలుపునిచ్చారు.మందకృష్ణ మాదిగ పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని,ఆయన స్ఫూర్తితో మాదిగ బిడ్డలంతా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం జై మాదిగ,జైజై మాదిగ,జై మందకృష్ణ మాదిగ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# నీటి గుండాలలో అపరిశుభ్రత తొలగింపు

## -ఎండోమెంట్ ఇంచార్జ్ ఏవో శ్రీధర్



**సిద్ధవటం మేజర్ న్యూస్:** నిత్యపూ పూజ కోన పంచలింగాల గుడి వద్ద ఉన్న మంచినీటి గుండాలలో అపరిశుభ్రత తొలగింపు చేపట్టినట్టు ఇంచార్జ్ ఏవో శ్రీధర్ తెలిపారు మండలంలోని వంతాటి పల్లె గ్రామం లంకమల అభయారణ్యంలో వెలిసిన శ్రీ నిత్య పూజేశ్వర కోన పంచలింగాల గుడి వద్ద ఉన్న మంచినీటి గుండాలలో ఉన్న అపరిశుభ్రత ప్రాంతాలను గుర్తించి కూలీల సహాయంతో తొలగింపు చేపట్టి బ్లీచింగ్ పిచికారి చేయించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది చంద్ర, శివ భక్తులు పాల్గొన్నారు

# 40 మెట్రిక్ టన్నుల యూరియా మంజూరు

## - మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి

**సిద్ధవటం మేజర్ న్యూస్:** సిద్ధవటం మండలానికి 40 మెట్రిక్ టన్నుల యూరియా మంజూరైనట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ రమేష్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా మంజూరైన యూరియాను ఆయన పరిశీలించారు, మండల కేంద్రమైన సిద్ధవటం, కేంద్రమైన సిద్ధవటం లోని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ, మంజూరైన యూరియాను జూలై,8 నుండి యూరియా పంపిణీ చేస్తామని అన్నారు ఒక బస్తా విలువ, రూ, 266, 50 పై, సలు అవుతుందని ఆసక్తి గల రైతులు ఆధార్ కార్డు పట్టా పాస్, పుస్తకము తో సిద్ధవటం వ్యవసాయ శాఖ అధికారి, కార్యాలయంకు వచ్చి యూరియాను, పొందాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు, సేవ కేంద్రాల వ్యవసాయ సహాయకులు శివకుమార్, మౌనిక, మురళీధర్ పాల్గొన్నారు.



# మామిడి రైతులను ఏం చేద్దామని ఈ పర్యటన జగన్..!

**(మొదటి పేజీ తరువాయి)**నాయుడుకు దక్కుడుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క రైతులను కాపాడుకోవాలని చంద్రబాబు నాయుడు చూస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పోలవరాన్ని ముందుకు తీసుకొని వెళుతూ చక చక పనులు సాగిస్తూ వచ్చే 2 సంవత్సరాల్లో పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేయడం జరుగుతుందన్నారు. హంద్రీనీవాకు 3500 కోట్లు కేటాయించి కుప్పం వరకు నీటిని తీసుకొని పోతామని తెలిపారు. గతంలో వరదలు వస్తే నీటిలో దిగని జగన్ ప్రభుత్వంపై నల్లగుడ్డ వేస్తున్నారన్నారు. వైసిపి కార్యకర్తను తన కారు కింద తొక్కించి చంపిన జగన్ బంగారుపాలెంలో ఎంత మంది మామిడి రైతులను తొక్కి స్తావోనని తులుచుకుంటే భయం వేస్తుందన్నారు. గుంటూరు మిర్చియార్డులో పరామర్శకు వెళ్లినప్పుడు నీ దొంగలు మిర్చి మూటలను ఎత్తుకెళ్లలేదా అని ప్రశ్నించారు. దర్శి పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించడానికి వెళ్లి పొగాకు బేళ్ల తొక్కి నాశనం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లా బంగారుపాళెంలో మామిడి రైతులను ఏం చేద్దామని ఈ పర్యటన జగన్ అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లకు పల్ప్ ఫ్యాక్టరీలు ఉన్నవి నిజం కాదా. గతంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డిలు రైతుల నుంచి తక్కువ ధరలకు మామిడిని కొనుగోలు చేసి మామిడి రైతులను నిట్ట నిలువునా ముంచారన్నారు. కేంద్రం నుంచి 130 కోట్లు తీసుకొని వచ్చి రైతులను ఆదుకుంటామని ఆయన తెలిపారు. జగన్ తన పర్యటనలో శాంతి భద్రతలు సమస్య సృష్టించ డమే పనిగా ఎట్టుకున్నారని తెలిపారు. జగన్ కు, కుటుంబ సభ్యుల కు సెక్యూరిటీ ఇస్తున్నామన్నారు. ఇలాంటి దగా కోరు జగన్ ను నమ్మకండి అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# జరికోన మడుగులో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**సంబేపల్లి మేజర్ న్యూస్:** సంబేపల్లి మండలం జరికోన మొరవ మడుగులో ఆదివారం గల్లంతైన ఉస్మాన్ (22)యువకుడి శవం సోమవారం అగ్నిమాపక సిబ్బంది వెలికి తీశారు.. సంబేపల్లి పోలీసులు అగ్నిమాపక సిబ్బందితో కలిసి జరికోన మడుగులో గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్ఐ భక్తవత్సలం సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఎట్టకేలకు శవాన్ని గుర్తించి బయటకు తీశారు అనంతరం మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసుల వివరాల మేరకు కర్నూలు జిల్లాకు చెందిన మహమ్మద్ అస్లాం పెద్ద కుమారుడు ఉస్మాన్ రాయచోటిలో కోళ్ల ఫారం డైరీలో పనిచేస్తూ ఉన్నట్లు తెలిపారు. రాయచోటి మదర్సాలో చదువుకున్నట్లు తెలిపారు శెట్టి పల్లె, దేవపట్ల అసంజీవాండ్ల పల్లె మసీదులో గురువులుగా పనిచేస్తున్న స్నేహితులతో కలిసి సరదాగా ఆదివారం జరికోన మడుగు ప్రాంతం లోసరదాగా గడిపేందుకు వెళ్లిన అతను ప్రమాదం శాత్తు నీటిలో మునిగిపోయి మృతి చెందినట్లు తెలిపారు. సెట్టిపల్లి గ్రామ వీఆర్ఏలు దగ్గరుండి వెతికించి శవ పరీక్షలకు తరలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు తెలిపారు.



# దొంగ నోట్లు ముద్రించే ముఠా అరెస్టు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**నకిలీ కరెన్సీని చెలామణి చేస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. సోమవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయల్పాడు లోని లక్కీ బ్రాందీ షాపు మేనేజర్ నవీన్ కుమార్ కు దొంగ నోట్లు రావడంతో వాయల్పాడు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గత నెల 26వ తేదీన కాలేషా అనే వ్యక్తి 500 రూపాయల నోట్ తో మద్యం కొనేందుకు మద్యం షాపుకు రావడం జరిగిందన్నారు. షాపు మేనేజర్ నవీన్ కుమార్ దొంగ నోటు తెచ్చావు అనగానే కాలేషా అక్కడ నుండి పారిపోయారన్నారు. లక్కీ వైన్ షాప్ మేనేజర్ నవీన్ కుమార్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నకిలీ కరెన్సీ చలామణిపై నిఘా పెట్టి పక్కా సమాచారం ఆధారంగా 10 మంది ముఠా సభ్యులను మదనపల్లి బెంగళూరు ప్రధాన రహదారిలో వాయల్పాడు క్రాస్ వద్ద గల నయారా పెట్రోల్ బంక్ దగ్గరలో వాయల్పాడు సిఐ వారి సిబ్బంది అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారిలో షేక్ కాలేష వల్లి, కర్ణాటకకు చెందిన రథోడ్, కుమార్, బాబు (పరారీ లో ఉన్నాడు) విచారించుగా దొంగ నోట్ల చలామణి గురించి ఒప్పుకున్నారన్నారు. వీరి ముగ్గరిపై ఇదివరకే కర్ణాటక లో పాత కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు. పై ముగ్గురు మదనపల్లిలో దొంగ నోట్లను ముద్రించి చలామణి చేసేలా పతకం రచించారన్నారు. అరెస్టు అయిన వారిలో షేక్ కాలేషా వల్లి అలియాస్ కలేసా, వి.యం.ముస్తాక్ అహమద్ అలియాస్ ముత్తు, యస్ఎండి. హఫీజ్ అలియాస్ హఫీజ్, భీమసింగ్ పండిట్ రాథోడ్ అలియాస్ భీమసింగ్ రాథోడ్, టి.కుమారస్వామి అలియాస్ కుమార్, షేక్ షఫీక్ అహ్మద్ అలియాస్ షఫీ,నందిమంగళం యెజాజ్ పాషా అలియాస్యెజాజ్, వి.యం.పురాన్, షేక్ ఆసిఫ్,షేక్ సుహెల్ ఉన్నారు. వారి వద్ద నుంచి 735 రూ. 500 నకిలీ నోట్లు, ఒక ప్రింటర్, ఒక లాప్టాప్, 12 సెల్ ఫోన్లు, ఆర్బిఐ అక్షరాలతో ముద్రించ దగిన ఆకుపచ్చ రిబ్బన్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాయల్పాడు సీఐ. జె. ప్రసాద్ బాబు, వారి సిబ్బందిని, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

# పేదలకు కూటమి ప్రభుత్వమే అండ

**వీరబల్లి,మేజర్ న్యూస్:** పేదలకు కూటమి ప్రభుత్వమే అండ అని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం సానిపాయి నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చమర్తికి ఘన స్వాగతం పలికి దుశ్యాలువా కప్పి ఘనంగా సన్మానించిన సానిపాయి తెలుగు తమ్ముళ్లు. అనంతరం ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ చిరు వ్యాపారులతో ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ముచ్చటించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు ఈ ప్రభుత్వమే బాగుందని, గత ప్రభుత్వంలో ఒక్క బిడ్డకే అమ్మ ఒడి వచ్చేదని, ఈ ప్రభుత్వంలో తల్లికి వందనం ఒక ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ వచ్చిందని, రాబోయే కాలంలో కూడా కూటమి ప్రభుత్వమే ఉండాలని చిరు వ్యాపారులు తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ మంచి అన్నది పేదలకు చేరితే ఏ ప్రభుత్వమైనా విజయం సాధించినట్లేనని, ఎవరు ఏమనుకున్నా పేదలకు మంచి చేసే ప్రభుత్వం మాత్రం కూటమి ప్రభుత్వమేనని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షుడు వేణుగోపాల్ రాజు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, మేక నరసింహనాయుడు, మాజీ సర్పంచ్ రమణ, టిడిపి నాయకులు జయరాం యాదవ్, లక్ష్మణ్ రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శివకుమార్ నాయుడు, నేతి రమేష్ బాబు, పరుశురాం నాయుడు,పగడాల వెంకటరమణ, గుగ్గిళ్ళ వెంకటేష్, సుబ్బయ్య, సురేష్ రాజు, వెంకటేష్, రఘు నాయుడు, మేకల హరి కిషోర్, బుజ్జి రాజు,నాగేశ్వర, సాయి, విజయరామ్, యాదవ్ చిన్న రెడ్డయ్య, సాయిరాజు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమస్యలున్న అర్జీదారులను తిప్పరాదు : తహసీల్దార్



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్: రైల్వే కోడూరు లోని తాసిల్దార్ కార్యాలయంలో వస్తున్న అర్జి దారులను తిప్పవద్దని స్పందించి వెంటనే అర్జీదారులకు న్యాయం చేయాలని వీఆర్వోలకు రైల్వేకోడూరు తాసిల్దార్ కే అమర్నాథ్ సూచించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం పై సంబంధిత విఆర్వోలు రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని గ్రామీణ ప్రాంతాల్లోని రైతులను అర్జీ దారులను తాసిల్దార్ కార్యాలయం వస్తే తక్షణమే స్పందించి వారి సమస్యలను వీలైనంతవరకు పరిష్కరించి అవసరమైతే తమ దృష్టికి తేవాలని ఆయన అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలతో అర్జీదారులను వెంటనే సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని తాసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీదేవి విఆర్వోలు దర్బార్ భాష రాముడు యోహాన్ అరవ వెంకటయ్య, ఈశ్వరయ్య రఘుపతి సృజని తదితరులు పాల్గొన్నారు.

## ముక్కా కుటుంబానికి రుణపడి ఉంటాం



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్: రైల్వే కోడూరు మండలంలో చియ్యవరం గ్రామ రైతులు ముక్కా రూపానందరెడ్డి కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటామని ప్రకటించారు. గత 20 సంవత్సరాలుగా వారి పొలానికి ఉన్న భూ సమస్యను ముక్కా రూపానంద రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్వయంగా తహసిల్దార్‌కు కలెక్టర్‌తో సంప్రదించి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. పొలానికి దారి లేకపోవడం వలన చెట్లు ఎండిపోతున్నాయని, ఇటీవల ఒక ఆవు దూడ అనారోగ్యంతో మరణించిందని వారు వివరించారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని వారు పేర్కొన్నారు. ముక్కా వరలక్ష్మి పొలం వద్దకు వచ్చి, రైతులకు వెంటనే దారి కల్పించాలని తాసిల్దార్ కు ఆదేశించడంతో అధికారులు వెంటనే స్పందించి దారి ఏర్పాటు చేసినట్లు రైతులు తెలిపారు. దారి కల్పించినందుకు ముక్కా కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటామని రైతులు చంద్రగిరి రఘురామయ్య, వెంకటేష్, వెంకటయ్య, ఈశ్వరయ్య తదితరులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మాకు సహకరించిన జిల్లా కలెక్టర్, రాజంపేట సబ్ కలెక్టర్, కోడూరు రెవెన్యూ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అటవీ శాఖ చట్టాన్ని గాలిలోకి వదిలేసిన ఫారెస్ట్ అధికారులు

### -తూతూ మంత్రంగా మండల ఫారెస్ట్ అధికారుల పనితీరు



వీరబల్లి,మేజర్ న్యూస్:మండల కేంద్రం నుండి రాయచోటి ప్రాంతానికి మధ్యాహ్నంలో సమయంలో అక్రమంగా తరలిస్తున్న కలపను గుర్తించవలసిన అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం చూస్తుంటే కలపను తల్లిస్తున్న దుండగులకు సహకరి స్తున్నారని మండల ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. ఈ మధ్యకాలంలో మండల వ్యాప్తంగా బీట్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న కొందరు అక్రమంగా కల్పను తరలిస్తున్న అక్రమార్కులకు వెన్నుదున్నగా నిలిచి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని విశ్వసనీయసమాచారం. ఈ అక్రమ రవాణా పై ఉన్నత స్థాయి అధికారులను అడగగా ఇలాంటి అక్రమ రవాణా కల్పన మేము ప్రేరేపించ చమని అలా చేస్తున్న అధికారులపై మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని అటువంటి వారిని క్షమించే ప్రసక్తే లేదని తెలియజేశారు. అంతేకాకుండా మధ్యాహ్న సమయంలో ఫారెస్ట్ అధికారులకు లంచాలు ఇచ్చామంటూ అక్రమంగా కలపను రవాణా చేస్తున్న వ్యక్తులు చెప్పడం గమనార్హం,

## హుండీ లెక్కింపు వాయిదా : ఇంచార్జ్ ఈవో శ్రీధర్

సిద్ధవటం మేజర్ న్యూస్: మండలంలోని వంతాటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర ఆలయం హుండీ లెక్కింపు వాయిదా పడినట్లు ఇంచార్జ్ ఏవో శ్రీధర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం లో సోమవారం మాట్లాడుతూ జూలై 07 న జరగవలసిన శ్రీ నిత్య పూజేశ్వర ఆలయ హుండీ లెక్కింపు ఉన్నతాధికారులు ఆదేశాలతో వాయిదా వేశామని తదుపరి హుండీ లెక్కింపు ఈనెల 11న లెక్కింపు కార్యక్రమం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్యుడి స్ఫూర్తితో ఆదివాసీలు అభివృద్ధిలో పయనించాలి

### - ఆయన జయంతి వేళ పిలుపునిచ్చిన వక్తలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆదివాసీలలో ఏకలవ్యుడు ఆణిముత్యం లాంటివాడని పలువురు వక్తలు కొనియాడారు. ఉద్యోగ,కుల సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ పూలమాలలు వేసి ఏకలవ్య జయంతి సందర్భంగా నివాళులర్పించి అక్కడి నుండి ర్యాలీగా గొల్లపల్లి రోడ్డు నందు గల అక్షయ ఫంక్షన్ హాల్ నందు గిరిజనుల ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకొని ఆదివాసి మూలపురుషుడు ఏకలవ్య జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా సభ అధ్యక్షులు పి.వి.రమణ మాట్లాడుతూ ప్రతి ఒక్క గిరిజన కుటుంబ సభ్యులు వారి యొక్క వారసులను ఏకలవ్యుడి స్ఫూర్తితో గొప్ప విద్యావంతులుగా క్రమశిక్షణతో తీర్చిదిద్దాలని తెలియజేశారు.అదేవిధంగా రాష్ట్ర గిరిజన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కోనేటి దివాకర్ మాట్లాడుతూ సమావేశం నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ హక్కుల సాధనకై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని ఎలాగైతే గురువు లేని విద్యను ఏకలవ్యుడు అభ్యసించినాడో అలాగే ప్రతి ఒక్క గిరిజన బిడ్డ ముందుకు సాగాలని కోరుకున్నారు.తహసీల్దార్ శ్రీనివాసులు ఎమ్మార్వో మాట్లాడుతూ గిరిజన ఉద్యోగస్తులను ఏకం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం చాలా బాగుందని కొనియాడారు.ఆనాటి ఏకలవ్యుడికి గురువు లేకపోవచ్చు ఈనాటి నా గిరిజనులకు మేమున్నామని భరోసానిచ్చాయి.మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు మోహన వల్లి మాట్లాడుతూ గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు విద్యకు సంబంధించి తనవంతు కృషిగావిల్లవేళలా సహకారం అందిస్తానన్నారు.గిరిజన సీనియర్ నాయకులు బొజ్జప్ప మాట్లాడుతూ గిరిజన జాతి అభివృద్ధి కోసం కుల సంఘాలు ఎప్పుడు సిద్ధంగా ఉంటాయని,సమస్యలు ఏదైనా మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.మాదిన శ్రీరాములు మాజీ సీనియర్ డిపిఓ మాట్లాడుతూ ఈ దేశంలో క్రీడారంగంలో ప్రతిభావంతులకు ఏకలవ్య పేరుతో ప్రభుత్వాలు అవార్డులు ప్రకటించాలని డిమాండ్ చేశారు.పూల గంగాధర్ ఇరిగేషన్ డిఈ మాట్లాడుతూ ఏరుకుల ఉద్యోగస్తులంతా ఏకమై వెనుకబడిన ఎరుకల కులస్తులకు తనవంతు సహాయ,సహకారాలు అందిస్తానన్నారు.ఉపాధ్యాయులు కిల్లా నాగరాజు మాట్లాడుతూ ఏకలవ్యుడు విలువిద్యలు మరియు అనేక వనమూలికలతో వైద్యం తెలిసిన శాస్త్రవేత్త వన్యప్రాణులు రక్షించే మహావీరుడు ఏకసంతాగ్రాహి అయిన ఏకలవ్యుడు తన తండ్రి వద్దనే అనేక అస్త్ర శాస్త్ర విలువిద్యలు నేర్చుకున్నాడని కొనియాడారు. రామేశ్వరం,కృష్ణప్ప ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతిభావంతులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రము బహుమతులు అందజేశారు.గాలేటి,ఆనంద్ సహాయ రిజిస్ట్రార్ కో-ఆపరేటివ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క గిరిజనుడు రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని తెలియజేశారు.దేవర,శంకరప్ప ఇండస్ట్రీస్ ప్రమోట్ ఆఫీసర్ మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలుగా గిరిజనుల అభివృద్ధి చెందడానికి ప్రభుత్వాలు అనేక పథకాలు తీసుకురావడం జరిగిందని వాటిని వివరించారు.కేకే,శివ మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్క ఆత్మీయ గిరిజనులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి డిఎం అండ్ హెచ్ఓ పూల వెంకటరమణ, ఉపాధ్యాయులు ఆర్.వి.రమణ,గిరిజన నాయకులు రాయచోటి వేమనారాయణ,వార్డెన్ విశ్రాంతి ఉద్యోగిని మంగమ్మ,అధ్యాయులు మల్లెల విశ్వనాథ్,గిరిజన మహిళా నాయకురాలు పాముల వసంత,బండి రమణ,కంప ప్రకాష్,కోనేటి రామానుజులు,నందీష్ అత్యధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రైల్వే కోడూరు మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో ఈరోజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ గారు. రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. రైల్వే కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ హాజరు కావడం జరిగినది ఈ సందర్భంగా తుమ్మల రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించి, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు.అదానితో అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 9వ తారీఖున జరగబోయే సార్వత్రిక సమ్మెకు రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి ఐదు మండలాల పార్టీ కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు అందరూ ఉదయం 10 గంటలకు రైల్వే కోడూరు మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గరకి సకాలంలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



సుండుపల్లి మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుని 31 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా సుండుపల్లి మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీ ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఓబుగాళ్ల నాగేశ్వర, గడ్డం నాగలేసు, ఎం.ఎస్.పి మండల నాయకులు గొల్లపల్లి నాగరాజా, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ వాలు పోగు వెంకటేష్, బాలు,వేపమని ఓంకార్, చిన్న, గోల భార్గవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు,ఎంపీ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ఎంపిటిసి అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే

బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : పెద్దతిప్పసముద్రం మండలం సంపతికోట పంచాయతీ వైఎస్సార్సీపీ నాయకులు,మాజీ సర్పంచ్ ప్రస్తుత ఎంపీటీసీ కిట్టన్న మృతిచెందారు.సోమవారం ముంతగొగులపల్లిలో ఆయన అంత్యక్రియలు జరిగాయి.ఈ అంత్యక్రియలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి హాజరై కిట్టన్న భౌతిక కాయానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్పీపి బలోపేతానికి కిట్టన్న విశేషమైన సేవలు అందించారని,ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్,జెడ్పిటిసి ఉంగరాల శివన్న,ఎంపీటీసీ నాగార్జున రెడ్డి,బి.కొత్తకోట వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ,తంబళ్లపల్లి నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షులు నేరెళ్ల రెడ్డి హరి, మల్లెల మాజీ సర్పంచ్ వెంకట్, తరుణ్ రెడ్డి,సాయి,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ ఉద్యమం స్థాపించి 30 ఏళ్లు పూర్తి కాగా ఉద్యమ నేత మందకృష్ణ మాదిగకు 60 ఏళ్ళ సంబరం చేసుకోవడం మాదిగ జాతికి పండుగ రోజుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోట దానియల్ కొనియాడారు. తంబళ్లపల్లె ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ వేటా మల్లికార్జున ఆధ్వర్యంలో క్రాస్ రోడ్ లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం, మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా మల్లికార్జున ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంతో మాలో స్ఫూర్తి నింపి ఎస్సీ వర్గీకరణ సాధనలో విజయవంతం చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ, మాదిగ జాతిపితగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గంగాధర్, బొజ్జప్ప, గోపిదిన్నె మల్లికార్జున, వెంకటరమణ, శ్రీనివాసులు, రెడ్డప్ప, పుల్లప్ప, లక్ష్మయ్య, టిడిపి, కూటమి నాయకులు పురుషోత్తం, వీరాంజనేయులు, సోమశేఖర్, రామలక్ష్మమ్మ, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి నిస్వార్ధంగా సేవలందించిన వారికే కమిటీలలో చోటు

– సంస్థాగత ఎన్నికల పరిశీలకులు మల్లికార్జున రెడ్డి స్పష్టం – 30వ వార్డులో నాయకులు,కార్యకర్తలకు దిశానిర్దేశం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సంస్థాగత ఎన్నికల కమిటీలలో సముచిత స్థానం కల్పిస్తామని మదనపల్లె సంస్థాగత ఎన్నికల పరిశీలకులు మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని 30వ వార్డులోని నాయకులు,కార్యకర్తలతో ప్రశాంత్ నగర్ నందు సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి మల్లికార్జున రెడ్డితోపాటు పార్టీ సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి, బొమ్మిశెట్టి పురుషోత్తం,ముసలికుంట నాగయ్య,మార్పూరి నాగార్జున బాబు తదితరులు హాజరుకాగాస్థానికనాయకులుదుబ్బిగాళ్లభాస్కర్,ప్రవీణ్ రాయల్, మస్తాన్ వలిలు పూలమాల,శాలువాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనకు పెద్దబాధ్యతలను అప్పగించింద న్నారు. సంస్థాగత ఎన్నికలకు తనను పరిశీలకులుగా నియమించిందని, పట్టణంలోని అన్ని వార్డులపైన తనకుసంపూర్ణఅవగాహనఉందన్నారు.ఎమ్మెల్యేషాజహన్ బాషా,సీనియర్ నాయకుల సహకారంతో కమిటీల ఎంపిక పారదర్శకంగా చేస్తామన్నారు.పార్టీకోసంకష్టపడినవారితొలిప్రాధాన్యత ఉంటుందని, ఇందులో ఎటువంటి సందేహం లేద న్నారు.పార్టీకి కష్టపడిన వారిని గుర్తించి అటువంటి వారికి బాధ్యతలు అప్పగించాలని అధిష్టానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింద న్నారు.అందరూ సమన్వయంతో పనిచేసిసంస్థాగతఎన్నికల్లో పార్టీకి తిరుగులేని విజయం అందించాలని పిలుపనిచ్చారు.ఈ కార్యక్రమంలో శైలజ,అంబికా శ్రీ,జయచంద్ర నాయుడు,యర్రబల్లి వెం కటరమణారెడ్డి,గౌస్ అజాం,రామిశెట్టి రెడ్డి కేశవ,నాదెండ్ల అరుణ్ తేజ,సాయి,తౌఫిక్,గగన్ పాల్గొన్నారు.



# ఉర్లగడ్డపాడు గ్రామంలో ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలోని ఉర్లగట్టు పొడు గ్రామంలో "సుపరిపాలనకు తొలి అడుగు – డోర్ టు డోర్" కార్యక్రమాన్ని రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముక్కా రూపానంద రెడ్డి ప్రజల ఇంటింటికి స్వయంగా వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధికి టీడీపీ పార్టీ తీసుకురానున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, "ప్రజల సంక్షేమమే మా లక్ష్యం" అనే సంకేతాన్ని అందిం చారు.ప్రస్తుత ప్రభుత్వ నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడంతోపాటు, భవిష్యత్తులో టీడీపీఅమలుచేయబోయేఅభివృద్ధి ప్రణాళికల గురించి కూడా చర్చించారు.ఈ కార్యక్రమంలో నేతలు, కార్యకర్తలు, యువత, మహిళలు, స్థానిక గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని మంచి స్పందన తెలిపారు.



# ప్రజా ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

పోలీసు అధికారులకు ఆదేశించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకుఅప్పగించిసకాలంలోపరిష్కరించాలనిఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీతెలిపారు. ఓబుల వారిపల్లి మండలం చిన్న ఓరంపాడు నుండి పి.వెంకట రమణ, బి.కొత్తకోట నుండి పి. మల్లేశ్వరమ్మ, కలకడ నుండి వై. వెంగటయ్య, ఏకిల వంకపల్లి రాయచోటి నుండి నూర్జహాన్, నడవలేని పరిస్థితిలో జిల్లా ఎస్పీ కార్యాలయానికి తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ వారి వద్దకే వెళ్లి తమ సమస్యల గురించి వివరాలు తెలుసుకున్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలని, ఎస్పీ వారి పరిధిలోని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కష్టపడిన వారిని పార్టీ గుర్తిస్తుంది

మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



**కలికిరి మేజర్‌న్యూస్:** పార్టీ కోసం పనిచేసే నాయకులను అధిష్టానం గుర్తిస్తుందని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఇటీవల కలికిరి మండలం ముగ్గురికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీ నందు పదవులు లభించాయి. కలికిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చింతపర్తి సహదేవయ్య, కలికిరి మండల క్రిస్టియన్ విభాగ అధ్యక్షుడిగా కృష్ణమూర్తిని పీలేరు నియోజకవర్గం క్రిస్టియన్అధ్యక్షుడిగాజూపల్లిరామ చంద్రయ్యను మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డికమిటీసభ్యులుగా ప్రకటిం చారు. ఈ కార్యక్రమములో మండల కన్వీనర్ చింతల రమేష్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి, మహేందర్‌రెడ్డి,ఈశ్వర్‌గౌడ్,మచ్చ సాదేవ య్య, రామకృష్ణ,శ్యాముల్,గిరి,హరి, కృష్ణయ్య బాబు,గురు,రహిమాన్,నాగరాజా పాల్గొన్నారు.అనంతరంకమిటీసభ్యులు సహదేవయ్య,రామచంద్ర, కృష్ణమూర్తి మాజీ ఎమ్మెల్యే చింతలరామచంద్రారెడ్డికి శాలువాలు కప్పి పూలమాలలతోసన్మానించినారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతరపుననేనుఅందరికీఅండగా ఉంటానని తెలియజేసినారు. వారందరూ కలికిరి మండలములోకలిసికట్టుగావైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పని చేయాలని కోరారు.

# తాళ్లపాక అభివృద్ధిపై టిటిడి ఈవోకి వినతి పత్రం



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన అధికారి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జయ శ్యామల రావు కి తాళ్లపాక లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మరియు స్థానిక నాయకులు ఉద్దండం సుబ్రహ్మణ్యం లు కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పద కవితా పితామహుడు అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాక గ్రామంలో అభివృద్ధి చేయవలసిన కార్యక్రమాల గురించి ముఖ్యంగా తాళ్లపాక ముఖ ద్వారం నుంచి తాళ్లపాక గ్రామం వరకు కళాకారుల విగ్రహాలు పెట్టి రోడ్డును అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలని, అలాగే చెరువులో అన్నమయ్య విగ్రహం నిర్మించిచెరువునుసుందరీ కరణ చేయాలని, తాళ్లపాక లో అన్నమయ్య నివసించిన ప్రదేశము పెరిగిన గృహప్రవేశం వాతావరణము తాళ్ల పత్ర గ్రంథాలు అవన్నీ ఉండేటట్టు చేయాలని, అలాగే ధ్యాన మందిరాన్ని పునర్ నిర్మించి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అక్కడ నిర్మించాలని, సంగీత కళాశాల మ్యూజియం ఏర్పాటు చేయాలని, పూర్తిగా ఆధ్యాత్మిక చింతనతో ఉండేటట్టు వాతావరణం కల్పించాలని, తాళ్లపాక గ్రామాన్ని పూర్తిస్థాయి టీటీడీ దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని వారు కోరారు.ఇందుకు టిటిడి ఈవో జయ శ్యామల రావు సానుకూలంగా స్పందించి త్వరలో నేనే స్వయంగా గ్రామానికి విచ్చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం చేపట్టవలసిన పనులు గురించి వెంటనే జేఈ ఓకి ఈ వినతి పత్రాన్ని ఫార్వర్డ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోబిజెపి ఓబీసీ మర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వై సురేష్ రాజుపాల్గొన్నారు.

# వినూత్నంగా మెగా పేరెంట్ మీటింగ్ ఆహ్వాన పత్రికలు

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలందల వాయిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు పేరెంట్స్ మీటింగ్ ఆహ్వాన పత్రికలను వినూత్నంగా తయారు చేసి అందరి మన్ననలు పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో ఈ నెల 10 వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహించ దలచిన మెగా పేరెంట్ మీటింగ్ సన్నాహక కార్యక్రమాలలోభాగంగాఆహ్వానకమిటీలోని ఉపాధ్యాయ,విద్యార్థుల బృందం కలర్ పేపర్స్,స్ట్రాలు ఉపయోగించి ఒక రాజ పత్రం నమూనా లాగా ఆహ్వాన పత్రికలు తయారు చేశారు. ఇలాంటివినూత్న ఆలోచనల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెరుగుతాయని ఉపాధ్యాయులు రమణ అన్నారు.



# ప్రశాంతంగా సంస్థాగత టీడీపీ ఎన్నికలు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్** : తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా ఒంటిమిట్ట మండలంలో ఎన్నికలు సోమవారం నిర్వహించారు. కొండమాచపల్లి గొల్లపల్లి గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాచగుడిపల్లి, సాలాబాద్, మాధవరం ఇద్దరు పోటీ పడారు. పోటీ పడ్డ వీరి సమాచారాన్ని అధిష్టానం దృష్టికి తీసుకుపోతున్నట్లు మండల అబ్జర్వర్ ఈశ్వరప్ప వెల్లడించారు. ఈ కార్యక్రమంలోమండల టిడిపి అబ్జర్వ్ ఈశ్వరప్ప, మండల టిడిపి అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, కొండమాచపల్లె ఆలూరు వెంకట సుబ్బయ్య, ఎంపీ కృష్ణమూర్తి, శ్రీహరి ఎంవి రమణ బి.చంద్ర బాబు, నామాల వెంకటయ్య, వెంకటసుబ్బయ్య, ఆలూరు ప్రసాదు, పొడిచెర్ల శ్రీనివాసులు చింతగింజల సుబ్రహ్మణ్యం, రోశయ్య, ఆంజనేయ రెడ్డి, రామసుబ్బారెడ్డి, గొల్లపల్లి ఎస్ నరసింహులు, లక్ష్మిరెడ్డి, ఎల్ ఎస్ యాదవ్, రాచగుడిపల్లి ఎంవీ రమణ సురేష్ రాజు, జగన్మోహన్రాజు శ్రీనివాసరాజు, రమణ, చెన్నయ్య, హరి, బాబయ్య ,సాలాబాద్, రామదాసు ,శివారెడ్డి, లక్ష్మిరెడ్డి, రాంప్రసాద్ వెంకటసుబ్బారెడ్డి, న్యాస్ రత్నం,చౌడయ్య,టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# రికాలింగ్ చంద్రబాబుస్ మేనిఫెస్టో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పక్కన ఎస్ ఎస్ బి కన్వెన్షన్ నందు రికాలింగ్ చంద్రబాబుస్ మేనిఫెస్టో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా ముందుగా ఇటీవలే కాలంలో మృతి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దివంగత నేతలు పంజం సుకుమార్ రెడ్డి, గుంటిమడుగు సుధాకర్ రాజు, వల్లెపు రాజా, బత్తిన శశికుమార్ రెడ్డి, చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి అనంతరం "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో" క్యూఆర్ కోడ్ ద్వారా డాక్యుమెంట్ రిలీజ్ చేసి అనంతరం ప్రతిఒక్కరూ బాబు షూరిటీ మోసం గ్యారంటీ మేనిఫెస్టోలో కార్యక్రమం ఇంటింటికి చేపట్టాలని ప్రతి ఒక్కరూ ఈ క్యూఆర్ కొన్ని స్కాన్ చేసి చంద్రబాబు మేనిఫెస్టోనుగుర్తుకుతెస్తూ,ఈ కూటమి ప్రభుత్వంలో మీ కుటుంబానికి ఎంత మోసం జరిగిందో గ్రామస్థాయిలో ఉన్న ప్రజలు ఇండ్ల వద్దకు వెళ్లి తెలియజేయాలని వారు సూచించారు ప్రతి ఒక వైఎస్ఆర్సిపి కార్యకర్తకుఅండగా ఉంటామని రాబోయే కాలం మనదేనని వైస్సార్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట శాసనసభ్యులు అకేపాటి అమరనాధ్ రెడ్డి , రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గల ఇంచార్జి సురేష్‌బాబు,వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు , కడప పార్లమెంట్ నియోజకవర్గఇంచార్జి కొండూరు అజయ్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలోపుల్లంపేటఎంపీపీముద్దాబాబుల్ రెడ్డి,వత లూరు సాయికిషోర్ రెడ్డి, చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి, జడ్పీటీసీ రత్నమ్మ,జిల్లాయువజనవిభాగం అధ్యక్షులు శివారెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మండల నాగేంద్ర,ఐదు మండలాల కార్యకర్తలు సర్పంచులు, ఎంపీటీసీలు,ఎంపీపీలు,వార్డ్ మెంబర్లు,నియోజకవర్గ అనుబంధం విభాగల అధ్యక్షులు,తదితరులు భారీగా పాల్గొన్నారు.





# అర్హత ఉన్నరైతులందరికి అన్నదాత సుఖీభవ

– మండల వ్యవసాయ అధికారి స్రవంతి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు తాసిల్దార్ వారి కార్యాలయంలో సోమవారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ ప్రదీప్, మండల వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ అర్హత కలిగిన రైతులుకు అన్నదాత సుఖీభవ యాక్టివేషన్ కానీ వారు సంబంధిత ఆర్ బి కె కేంద్రాలలో రైతుకు సంబంధించిన వన్ బి ఆధార్ తీసుకొని వచ్చి సంప్రదించాలి వాటిని పర్యవేక్షించి తాసిల్దార్ మండల వ్యవసాయశాఖ అధికారి పరిశీలించి అనంతరం జిల్లా అధికారులకు పంపబడుతుందని అన్నారు.అర్హత ఉన్న రైతులందరికి అన్నదాత సుఖీభవ వర్తిస్తుం దని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఈకేవైసీ అనేది ఒక ముఖ్యమైన ప్రక్రియ ఈ పథకం కింద లబ్ధి పొందాలంటే రైతులు ఈకేవైసీ చేయించుకోవడం తప్పని సరినీ ప్రభుత్వం స్పష్టం చేసిందని,ఈకేవైసీ ద్వారా లబ్ధిదారుల వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవడం, తద్వారా పథకం ప్రయోజనాలను సరైన లబ్ధిదారులకు అందించడం ఈ ప్రక్రియయొక్కముఖ్యఉద్దేశంఅని అన్నారు., ఈకేవైసీచేయించుకోకపోతేప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందాల్సిన ఆర్థిక సహాయం అందకపోవచ్చుని అన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, విఏఏలు, వీహెచ్ఏలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తాళ్లపాకలో శ్రీ చెన్నకేశవ స్వామికి స్నపనా తిరుమంజనం



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలంలోని తాళ్లపాక లో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో సోమవారం శ్రీదేవి, భూదేవి సామెత శ్రీ చెన్నకేశవ స్వామి కి స్నపనతిరుమంజనంజరిపారు. వేద పండితులు దేవత విగ్రహాలకు పవిత్ర జలాలతో శుద్ధి చేసే కార్యక్రమం ఇది. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల్లోఈకార్యక్రమాన్ని నిర్వహి స్తారు. ఈ అభిషేకంతో ఉత్సవ విగ్రహాల్లో దోషాలను తొలగిస్తారని భక్తుల నమ్మకం. అనంతరం దర్శన భాగ్యం కల్పించారు.

# ప్రజలు అందజేసిన అర్జీలను సత్వరమే పరిష్కరించండి

**రాజంపేట, మేజర్‌న్యూస్:** ప్రజా పరిష్కార వేదుకలో ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులు సత్వరమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేకూర్చాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైకోమ్ నిధియా దేవి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం సభ భవనంలో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం అధికారులతో సమావేశమై పెండింగ్ అర్జీలపై చర్చించారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

**మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం - ఎంపీ నిధులతో మల్లయ్యదేవరపల్లి త్రాగునీటి బోరు**

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సమస్యల పరిష్కారానికి అధికారమే అవసరం లేదని,పరిష్కారానికి సంకల్పం వుంటే చాలని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె మండలం,పోతబోలు పంచాయతీ,మల్లయ్యదేవరపల్లిలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ చూపిన చొరవకు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.సోమవారం ఉదయం మల్లయ్యదేవరపల్లిలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి నిధులతో నూతనంగా బోరు బావి త్రవ్వకానికి నిస్సార్ అహమ్మద్ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మల్లయ్యదేవరపల్లి గ్రామంలో నెలకొన్న నీటి సమస్యపైన గ్రామస్థులు తనను సంప్రదించడం జరిగిందని,వెంటనే రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి.మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ,ఎంపి నిధులతో బోరు బావి త్రవ్వకానికి ఎంపీ నిధులు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు.స్థానిక వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ నాయకులు,గ్రామస్థుల ఆహ్వానం మేరకు నూతన బోరు త్రవ్వకానికి భూమిపూజ చేయడం జరిగిందని తెలిపారు.మదనపల్లె నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా వున్నామని, పార్లమెంటుసభ్యులుమిథున్‌రెడ్డిస్పష్టంగా తెలియజేశారు. అనంతరం గ్రామస్థుల మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య అధికంగా వున్న విషయాన్ని నిస్సార్ అహమ్మద్ దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందించి బోరు బావి త్రవ్వకానికి ఎంపి ఫండ్స్ నుండి నిధులు మంజూరు చేయించడంఎంతోసంతోషంగా ఉందన్నారు. ఎంపి మిథున్ రెడ్డి,మదనపల్లె సమన్వ యకర్త నిస్సార్ అహమ్మదులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోత బోలు సర్పంచ్ఈశ్వరయ్య,రేవంత్,ఎంపీటీసీవెంకటేష్, మాజీ ఎంపీటీసీరత్నమయ్య,లక్ష్మన్న,ఈశ్వర్‌నాయక్,హరి నాయక్,నర్సింహులు,మల్లికార్జున రెడ్డి,శంకర్ నాయక్, నాగరాజు,మల్లయ్యదేవరపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు.




# 14 ఎర్రచందనం దుంగలు పట్టివేత

ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్ ఒక వ్యక్తి పరార్ – విస్తృత గాలింపు చర్యలు చేపట్టిన అటవీ శాఖ సిబ్బంది




**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం రేంజ్, సిద్ధవటం ఆటవిశాఖ బీట్ లో ఎర్రచందనం దుంగలను తరలించే ప్రయత్నం చేస్తుండగా ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న 14 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొన్నామని, మరో స్మగ్లర్ పరారయ్యారని సిద్ధవటం అటవీశాఖ ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె అటవీశాఖ కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ మాకు రాబడిన రహస్య సమాచారం మేరకు కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు సిద్ధవటం గ్రామ శివారులోని ఆంజనేయ గుడి కమ్మ పాలెం గ్రామం సమీపాన ఆదివారం అర్ధరాత్రి తమ సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించగా అక్కడ ముగ్గురు వ్యక్తులు, కడప మండలం రామాంజనేయ పురం గ్రామానికి చెందిన సన్నపూరి వెంకటరమణ, కొప్పర్తి గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి, సిద్ధవటం మండలం కమ్మపాలెం గ్రామానికి చెందిన శికామణిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామని అక్కడ ఉన్న 14 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నామన్నారు పరారైన వ్యక్తి ఎవరని పట్టుబడ్డ ముద్దాయిలను విచారించగా తిరుపతి నగరదానికి చెందిన గిరిబాబు అని చెప్పారని అతని కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నామని పట్టుబడ్డ ముద్దాయిల సెల్ఫోన్లో కొన్ని సమాచారాలు సేకరించామని గిరిబాబు ఆచూకీ కోసం స్పెషల్ టీములు ఏర్పాటు చేశామని అక్కడ లభమైన( ఏపీ 04,2007) అనే నెంబర్ గల హ్యూండై వర్ణ కారు స్వాధీనం చేసుకున్నామన్నారు పట్టుబడ్డ ఎర్రచందనం,193 కేజీలు ఉండగా వాటి విలువ రూ, 56000,వేలు,చేస్తుందనిముద్దాయిలనుతిరుపతికోర్టులోహాజరు పరుస్తున్నామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఓబులేసు, పెంచల రెడ్డి,, మధు, ఏ బి ఓ, హైమావతి సైక్లింగ్ ఫోర్స్ సిబ్బంది, సాహెబ్ బావి బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు

# అనుమానాస్పద రీతిలో భవన నిర్మాణ కార్మికుడు మృతి



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** అనుమానాస్పదస్థితిలో భవన కార్మికుడు మృతిచెందాడు. ఈసంఘటన సోమవారం కురబలకోట మండలంలో వెలుగు చూసింది. ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ కథనం మేరకు సిద్ధారెడ్డిగారి పల్లి చెందిన శివశంకర్ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేసేవాడు. ఇతనికి మద్యంతాగే అలవాటు ఉంది. ఆదివారం కూలీ పనులు ముగించుకుని రాత్రి అతిగా మద్యం తాగి ద్విచక్ర వాహనంలో ఇంటికి బయల్దేరాడు. ఈ క్రమంలో మార్గ మధ్యంలో కిందపడి తేరుకుని లేచి ఎలాగో ఇంటికి చేరుకున్నాడు. నిద్రపోయిన శివశంకర్ ఉదయం లేవలేదు. భార్య భాగ్యమ్మ ఇరుగుపొరుగు వారికి పిలిచి చూపించగా,అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. దీంతో గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అను మానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు. మృతుడికి భార్య భాగ్యమ్మ,కుమారుడు తేజ్ కుమార్ ఉన్నారు.

# ఈనెల 9న బంగారు పాళ్యంకు మాజీ సీఎం జగన్ రాకను జయప్రదం చేయండి



**కేవిపల్లి మేజర్ న్యూస్ :** ఈ నెల 9న బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంనికి వస్తున్న సందర్భంగా వారి సభను జయప్రదం చేయాలని మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం ఇక్కడ తెలిపారు. అన్నమయ్య ,కడప చిత్తూరు ,తిరుపతి జిల్లాలలోని మామిడి రైతులు, వ్యాపారస్తుల పరిస్థితి చాలా దీనాతి దీనంగా ఉన్నదని మామిడిపంట గణనీయంగా తగ్గినప్పటికీని ధరలు లేకపోవడంతో తోతాపురి కాయలను రైతులు కోసి రోడ్డుపక్కలో పారేస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో నేను రెండుసార్లు తోతాపురి కాయల ధరలను పెంచాలని అప్పుల ఊబిలో కూరుకుపోయిన మామిడి రైతులను ఆదుకోవాలని మద్దతు ధర 4 రూపాయలు కాకుండా, 10 రూపాయల నుండి 15 రూపాయలు వరకు పెంచాలని , అయితే ప్రస్తుత ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని , మామిడి రైతుల ఆవేదనను అర్థం చేసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇక్కడి రైతులను ఆదుకోవడానికి బుధవారం వస్తున్నారని బంగారుపాళ్యం ప్రాంతంలో పల్ప్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నప్పటికీని మామిడి పరిశ్రమ దారులు కొనుగోలు చేయుటలో వెనుకంజ వేస్తున్నారని గత ఐదు సంవత్సరాల వైఎస్ఆర్ పాలనలో ఇలాంటి దుస్థితి రాలేదని రైతులు తోతాపురి కాయలు 10 రూపాయల నుండి 15 రూపాయల వరకు అమ్ముకున్నారని. అప్పట్లో ఇలాంటి దారుణాలు జరుగు లేదని వారికి న్యాయం జరిగే విధంగా రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొనిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.

# దివ్యాంగులు,వృద్ధుల మమతల కోవెల వెలుగు సంస్థ

– అంబరాన్నంటిన 28వ వార్షికోత్సవ సంబరాలు – సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి హర్షాతిరేకాలు





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్టనందు గల వెలుగు సంస్థ యొక్క 28వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అట్టహాసంగా జరిగాయి. ముందుగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి చేతులమీదుగాపద్మజపాలరాతివిగ్రహానికిపూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1997వ సంవత్సరంలో స్వర్గీయ పద్మజ ఆశయాల మేరకు స్వర్గీయ టి.ఎన్.రఘునాథ్ రెడ్డి అమృత హస్తాలతో ప్రారంభమై సంస్థ 15మంది దివ్యాంగులతో మదనపల్లె, బెంగుళూరు రోడ్ నందు ప్రారంభించబడి,నేడు అమ్మచెరువుమిట్టనందు దివ్యాంగులు మరియు వృద్ధులకు సేవలందిం చుచున్నదన్నారు. జులై 7,2025 నాటికి 28 ఏళ్ళు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నందున సిబ్బంది వెలుగు ప్రత్యేక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. వెలుగు సంస్థకి ప్రారంభం నుండి ఎన్నో సహాయ,సహకారాలు అందిస్తున్న ఐఏఎస్ అధికారులు, పాత్రికేయులు,స్వచ్ఛంధ సేవాసంస్థలు, సహాయం అందిస్తున్నటువంటి దాతలకు,వెలుగు సంస్థకి కృషి చేస్తున్నటువంటి వెలుగు సిబ్బందికి, అధికారులకు, పెద్దలకు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు యాజమాన్యం ప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేసుకుంటున్నామన్నారు. అనంతరం వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి, సుజాత, ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,వార్డెన్ స్వీటీ వెలుగు సిబ్బందితో కలసి కేక్ కట్ చేసి సిబ్బందికి, పిల్లలకు,వృద్ధులకు పంచిపెట్టారు. అదేవిధంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మిలు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు.

# ముఖ్యమంత్రి వాల్మీకులకు ఇచ్చిన హామీని నేరవర్చాలి

– వాల్మీకి/బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి – కుప్పం,తిరుపతి గంగమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు – విఆర్ఎస్ఎస్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పొదల నరసింహులు,గంపల గంగరాజు



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** బోయ/వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీలో చేసిన తీర్మానాలను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో అమోదించే విధంగా ఎపి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షులు పొదల నరసింహులు,ప్రధాన కార్యదర్శి గంపల గంగరాజులు డిమాండ్ చేశారు. సోమవారం కుప్పం నియోజకవర్గం కేంద్రంలో వెలసిన తిరుపతి గంగమ్మ తల్లికి రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేవిధంగా ముఖ్యమంత్రికి సద్బుద్ధిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లోవాల్మీకులఎస్టీబిల్లు ఆమోదం పొందే విధంగా కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని వారు అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ బోయ,వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని,రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని కేంద్రప్రభుత్వం కార్యరూపం దాల్చే విధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు హామీని నెర వేర్చాలన్నారు. 70 ఏళుగాఎస్టీహెూదాకోసంపోరాడుతున్నవాల్మీకులకు న్యాయం చేసేందుకుప్రభుత్వం మంచి నిర్ణయంతీసుకోవాని విజ్ఞప్తి చేశారు. వాల్మీకులుఆర్థికంగా,రాజకీయంగా,విద్యా, సామజికరంగాల్లోఅభివృద్ధిసాదించాలంటే ఎస్టీ రిజర్వేష నుతోనే సాధ్యమని డిమాండ్ చేశారు. వాల్మీకి రిజర్వేషన్అంశం పైనసత్యపాల్కమిటీనివేదికఆధారంగాన్యాయం చేయాలని కోరారు. వాల్మీకిరిజర్వేషన్సాధనసమితినాయకులు అద్దాల నాగరాజు,కుప్పంసురేష్,భాస్కర్,పంజాణి గంగప్ప, మేకల విజయమోహన్,కుప్పంరవి,కుప్పంసంతోష,జయ రామినాయుడు,కోటనారాయణప్ప,చంద్ర, వెంక టేష్,పలమనేరు చలపతి,మాడే శంకరప్పలు పాల్గొన్నారు.

# ఈనెల 10న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్




– తల్లి పేరు మీద ప్రతి విద్యార్థితో మొక్కలు నాటించండి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఈ నెల 10న జిల్లా వ్యాప్తంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ను నిర్వహిస్తున్నామని, తల్లి పేరుమీద ప్రతి విద్యార్థితో మొక్క నాటించడం ద్వారా తల్లిదండ్రుల పట్ల, పర్యావరణం పట్ల బాధ్యత పెంపొందుతాయని జిల్లా కలెక్టర్‌శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.సోమవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో ఈనెల 10న నిర్వహించబోయే మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ పై జిల్లా ఎస్పీవిద్యాసాగర్ నాయుడు, డీఈఓ, డిఐఈఓ, ఎంఈఓలు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల ప్రిన్సిపాల్ లు ఎంపీడీఓలు, రాజంపేట అడిషనల్ ఎస్పి మనోజ్ హెగ్డే లతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో మెగా పేరెంట్స్ టీచర్ మీట్ నిర్వహించడం జరుగుతోందని, ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలో ఈ కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలో దాదాపు రెండు లక్షల 50 వేల మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు అందరూ కలిపి దాదాపుగా 6,75,000 మందిఈకార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పిల్లల తల్లిదండ్రులను పాఠశాలలతో సమన్వయం చేసి విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దడం కోసం విద్యార్థినీ విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్ రిపోర్టులను తల్లిదండ్రులతో చర్చించడం, విద్యా పురోగతి గురించి వివరిస్తూ, క్రీడలు, పాఠశాల అభివృద్ధి పై తల్లిదండ్రులకు వివరించి వారితో చర్చించి సలహాలు సూచనలు తీసుకొని వారి అభివృద్ధికి తోడ్పడటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే ఏక్ పేడ్ – మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమం కింద మొక్కను నాటేందుకు ప్రతి విద్యార్థికి గ్రీన్ పాస్పోర్ట్ ఇస్తారన్నారు. తల్లి పాదాలకు వందనం చేసి మొక్కను నాటడాంతో పాటు దానిని సంరక్షించి అది మాను అయ్యేవరకు కాపాడాలన్నారు. ఇందుకు సంబంధించి లీప్ యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని, ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ కూడా చేస్తున్నామని, ఇందుకోసం 30 సెకండ్ల వీడియో క్లిప్, మూడు ఫోటోలు అప్లోడ్ చేసేలా డాక్యుమెంట్ చేసి, రాష్ట్రవ్యాప్తంగా 2.3 కోట్ల మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ఈ కార్యక్రమంలో పాల్గొనేలా విద్యాశాఖ ప్రణాళిక రచించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాలల వారీగా ప్రజా ప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, పాఠశాలకమిటీలు, దాతలు, తల్లిదండ్రులు భాగస్వాములై పిల్లల భవిష్యత్తుకు నూతన బాటలు వేయాలని కోరారు. విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా నిర్వహించే మెగా పేరెంట్ టీచర్స్ మీట్స్ నిర్వహణ విజయవంతంగా జరిగేలా చూడాలని కోరారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రుల నుండి స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొనేలా ఆహ్వానించాలన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందజేస్తున్న భోజన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొంటారన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలతో పాటు, అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలతో పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో అటవీ శాఖ ఆధీనంలో దాదాపు 12 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని వాటిలో ఈ మొక్కలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. పాఠశాలలు కళాశాలలకు అవసరమైన మొక్కలు ఈనెల 9వ తేదిలోగా సరఫరా చేయాల్సిందిగా డ్వామా పిడి, సంబంధిత ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. మరియు ఎంపీడీవో ఆధ్వర్యంలో స్కూల్ కు కావలసిన మొక్కలను సరఫరా చేయాలని ఈ పనిని సక్రమంగా నిర్వహించాలని వారిని ఆదేశించారు. పిల్లల ఆట స్థలాలకు ఇబ్బంది లేకుండా మొక్కలు నాటేందుకు గుంతలు తీసే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ వర్కర్స్ ను ప్రతి స్కూలుకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నాటికి పీట్స్ ను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ డ్వామా అధికారులకు సూచించారు. నాటిన మొక్కల సంరక్షణకు సంబంధిత పాఠశాల, కళాశాలల ప్రిన్సిపాల్ లు బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కలు నాటిన ప్రతి ఒక్క విద్యార్థికి గ్రీన్ పాస్ పోర్ట్ సర్టిఫికెట్ ను ఆయా పాఠశాలకు చెందిన ప్రధానో పాధ్యాయుడు, ప్రిన్సిపల్ లు వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ల నందు పోలీస్ శాఖ వారు సే నో టు డ్రగ్స్, సైబర్ క్రైమ్స్, ఆడపిల్లలు మరియు మహిళలను ఏ విధమైన వేధింపులకు గురిచేసే పరిణామాలు, తదితర అంశాలపైపాటించాల్సినమెళకువలు గురించి ఎస్హెచ్ఓలు అవగాహన కల్పిస్తారన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ ప్రదేశాలలో పెద్ద సంఖ్యలో ఉన్నటువంటి పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రతిష్టమైన భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ సమస్య రాకుండా సిబ్బందిని కేటాయించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# క్రీడాకారులు గెలుపు ఓటములు సమానం స్వీకరించాలి

ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి



**నందలూరు మేజర్‌న్యూస్:** క్రీడాకారులు గెలుపు ఓటములు సమానం స్వీకరించాలి అని ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. అరవపల్లి క్రికెట్ లీగ్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నందు 26 జట్లు పాల్గొన్నాయి. ఇందులో సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ నందు అరవపల్లి చింతకాయల పల్లి జట్ల మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న అరవపల్లి జట్టు 14 ఓవర్ లకు 76 పరుగులు చేయగా చింతకాయ పల్లి జట్టు 2 ఓవర్లు మిగిల్చి పరుగులు ఛేదించి విజయం సాధించింది. చింతకాయల పల్లి జట్టు లో మంచి ప్రతిభ కనబరిచిన అత్యధిక వికెట్లు తీసిన రూపేష్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇవ్వడం జరిగింది. లాగే జట్టు కెప్టెన్ ఈర్రి శివ కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ఎంపిక కావడం జరిగింది. ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా గెలిచిన టీం లకు బహుమానం అందివ్వడం జరిగింది. ఈ టీం లకు నగదు బహుమతులలో మొదటిది జనాబ్ ఎస్.టి. ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందివగా, రెండవ బహుమతి ఒరాకిల్ సాఫ్ట్వేర్ఇంజనీర్‌గ్రూప్,బెంగళూర్‌వారుఅందించారు ఈ కార్యక్రమంలో మండలకోఆప్షన్ సభ్యులు పఠాన్ కరిముల్లా ఖాన్, వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు మాధవి , ఎజిపి షమీవుల్లా ఖాన్, బిజెపి నాయకులుజయకుమార్ రెడ్డి,మురళి,క్రికెట్‌ఆర్గనైజర్‌లు హరి, అరుణ్, కనకయ్య, జస్సు క్రీడాకారులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.



# టిడిపి పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తిస్తాం

మండల పరిశీలకులు రమేష్ బాబు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** గత వైసిపి పాలనలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలను గుర్తించి వారికి కమిటీలలో సముచిత న్యాయం చేస్తామని మండల టిడిపి పరిశీలకులు పులేల రమేష్ బాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండలంలోని లింగంపల్లి, కడపాయపల్లె, టక్కోలి, మాచుపల్లి, మూలపల్లి, గ్రామాలలో సోమవారం మండల పరిశీలకులు రమేష్ బాబు మాట్లాడుతూ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా 18 గ్రామ పంచాయతీ లలో టిడిపి కార్యకర్తల కు కమిటీ నియామకం కొరకై రాష్ట్ర అధినాయకత్వం సూచన మేరకు అభిప్రాయ సేకరణ సేకరిస్తున్నామని రాజంపేట నియోజకవర్గం ఉమ్మడి కడప జిల్లా లో మొట్టమొదటిగా గెలిచే స్థానాన్ని వైసిపి ఖాతాలో పడడం పై అధిష్టానం దృష్టి సాధించిందని టిడిపి ఎమ్మెల్యే ఓటమి చెందడానికి గల కారణాలు అధిష్టానం వద్ద నివేదిక ఉందని ఎవరైతే టిడిపి పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలకి గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి మండల స్థాయి వరకు కమిటీలలో చోటు లభిస్తుందని, త్వరలో టిడిపి నేతలకు నియోజకవర్గ ఇన్చార్జిగా అభ్యర్థిని ప్రకటించడానికి రాష్ట్ర అధినాయకత్వం అన్ని చర్యలు తీసుకుందని త్వరలో అభ్యర్థి పేరు ప్రకటించే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాల మేరకు కట్టుబడి వైసిపి పార్టీని బంగాళాఖాతంలో వేసే విధంగా పనిచేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు, మండల టిడిపి నేతలు పాల్గొన్నారు



# విశిష్ట సేవలకు మునిగోటి శ్రీనివాస శర్మ సాహితీ రత్న అవార్డ్

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** జాతీయ స్థాయి తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ కడప ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ అమరావతి వారి సౌజన్యంతో ఆదివారం కడప సీపీ బ్రౌన్ స్మారక జిల్లా గ్రంధాలయం యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రతిభా అవార్డుల ప్రధాన కార్యక్రమంలో మదనపల్లెకి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు,మదనపల్లి అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య మాజీ అధ్యక్షులు మునిగోటి శ్రీనివాస శర్మకు సాహితీ రత్న అవార్డును అమ్మ యాక్ట్స్ సీఈఓ జీ.దశరథ రెడ్డి,ఉత్తమ ఉపాధ్యాయురాలు డాక్టర్ నాగపట్ల రాధామణి (మదనపల్లె),తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ కడప అంతర్జాతీయ ప్రోగ్రాం డైరెక్టర్,కన్వీనర్ డాక్టర్ దనాశీ ఉషారాణి,సంస్థ కడప సీఈఓ డాక్టర్ యూవీ రత్నంల ఆధ్వర్యంలో ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి.శ్యామలాదేవి, టీ.శిద్దమ్మ, డాక్టర్ నాగపట్ల రాధామణి,సయ్యద్ బాషాలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ దనాశీ ఉషారాణి మాట్లాడుతూ మదనపల్లెకు మునిగోటి శ్రీనివాస శర్మ మదనపల్లెలో గత 45 ఏళ్లుగా చేసిన విశిష్ట సేవలకు గాను, సామాజిక స్పృహ గల ప్రతిభా శాలులకు అందించే సాహితీ రత్న అవార్డును తమ సంస్థ ద్వారా అంద చేయడం ఆనందంగా ఉందన్నారు.స్థానిక రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా అందించిన సేవలను కొనియాడారు. రోటరీ క్లబ్ ద్వారా వేలాది మంది పేద ప్రజలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలను మదనపల్లెలోని ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ అలుగింటి శిద్ధారెడ్డి,డాక్టర్ బాబుల సహకారంతో చేయించారని,ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరాలు,ఉచిత గుండె పరీక్షలు చేయించడం మదనపల్లె పట్టణ ప్రముఖ దంత వైద్యులు సురభి దివాకర్,డాక్టర్ అనిల్ కుమార్లసహకారంతోపట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు ఉచిత పరీక్షలు,వైద్య సేవలనుఅందించారనిగుర్తుచేశారు. ఇలాంటి వ్యక్తికి సాహితీ రత్న అవార్డును బహూకరించడం ఆనందదాయకంగా ఉందని డాక్టర్ నాగపట్లరాధామణి,సయ్యద్‌బాషాలు పేర్కొన్నారు.సన్మాన గ్రహిత మునిగోటి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ తాను ఈ అవార్డును అందుకోవడంలో తన అర్ధాంగి మునిగోటి ఉమాలక్ష్మి శర్మ సహకారం ఎంతో ఉందన్నారు.కావున సాహితీ రత్న అవార్డును తన అర్ధాంగికే అంకితమిస్తున్నట్లు సభాముఖంగా, సభికుల కరతాళధ్వనుల నడుమ ప్రకటించారు.తనకు ఈ అవార్డును బహూకరించిన వారికి ధన్యవాదాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభులు చంద్రశేఖర్,సీహెచ్ శివారెడ్డి,సింగర్ పి.పెంచలయ్య,గుణశేఖర్,మునిగోటి ఫణి గౌతం శర్మ కళాభిమానులు పాల్గొన్నారు.






# పేదలకు పప్పుచారు కరవు

▪ రేషన్ షాపుల్లో కందిపప్పు కట్ ▪ మార్చిలో ఆగిన కందిపప్పు ▪ జులైలో కూడా లేనట్లే ▪ పేద ప్రజలలో అసంతృప్తి

**వీరబల్లి, మేజర్ న్యూస్ :** రేషన్ షాపుల్లో,కందిపప్పు నిలిచిపోయింది, దాదాపు 5 నెలలు కావస్తున్న నెలలుగా కందిపప్పు సరఫరా నిలచిపోయిం ది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మూడవ నెలలోనే కందిపప్పు సరఫరా జులైలో కూడా లేదని తెలుస్తోంది, రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలకు సంబంధించి కంది పప్పు కోటాను కేటాయించలేదు. దీంతో ఏప్రిల్ నెలకు అయినా కందిపప్పు వస్తుందని కార్డుదారులు ఆశపడ్డారు. మండలం లో రేషన్ షాపులలో ఏప్రిల్ నెల కంది పప్పు సరఫరా కాలేదు. పేదలకు పప్పుచారు కరువు. పేద ప్రజలకు సరఫరా చేస్తున్న రేషన్ షాపుల్లో కందిపప్పు నిలిచిపోయింది, దాదాపు 5 నెలలు కావస్తున్న నెలలుగా కందిపప్పు సరఫరా నిలిచిపోయింది. కూటమి ప్ర భుత్వం ఏర్పడిన మూడవ నెలలోనే కం దిపప్పు సరఫరా జులైలో కూడా లేదని తెలుస్తోంది, రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలకు సంబంధించి కంది పప్పు కోటాను కేటాయించలేదు. దీంతో ఏప్రిల్ నెలకు అయినా కందిపప్పు వస్తుందని కార్డుదారులు ఆశపడ్డారు. మండలం లో రేషన్ షాప లలో ఏప్రిల్ నెల కంది పప్పు సరఫరా కాలేదు. రాష్ట్రస్థాయిలో కంది పప్పుకు సబంధించిన టెండర్లు ఖరారు కాకపో వడమే ఇందుకు కారణమని జిల్లా పౌరసరఫరాల అధికారులు చెబుతు న్నారు. అయితే కందిపప్పుకు బదులు రేషన్ షాపుల్లో నిల్వ ఉన్న జొన్నలు పంపిణీ చేయాలని పౌరసరఫరాల శాఖ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతోనియోజక వర్గంలో కార్డుదారులు నిరాశకు గురవుతున్నారు.




వీటికి నిత్యావసర వస్తువులు సరఫరా చేయడానికి ఇంటింటికీ సరుకులు పంపిణీ చేయడానికి తెల్ల రేషన్ కార్డులున్న వారికి తక్కువ ధరకే కందిపప్పు అందజేసేందుకు ఏర్పాట్లు చేసింది. జూలైలో కూడా లేనట్లు తెలుస్తోంది, ప్రస్తుతం మార్కెట్లో కిలో కందిపప్పు ధర రూ.120 నుండి నుంచి రూ.160 వరకు ఉంది. అయితే రేషన్ దుకాణాల్లో కిలో కందిపప్పును రూ.67 విక్ర యిస్తోంది ప్రభుత్వం. దీంతో ఈ కందిపప్పుకు సామాన్యుల నుంచి భారీగా డిమాండ్ ఉంది. ఏపీలోని రేషన్ దుకాణాల్లో రేషన్ షాపుల్లో కందిపప్పు కట్! మార్చిలో ఆగిన కందిపప్పు జులైలో కూడా లేనట్లే.! పేద ప్రజల అసంతృప్తి బియ్యంతో పాటు చక్కెర, గోధుమ పిండిని సబ్సిడీ ధరకు అందిస్తున్న ప్రభుత్వ ఇకపై కందిపప్పును కూడా సబ్సిడీ ధరకు విక్రయిస్తోంది. రేషన్ దుకాణాల్లో కిలో గోధుమ పండి రూ.16, కిలో చక్కెర రూ.32, కిలో కంది పప్పు రూ.67కు లభిస్తోంది. రేషన్ దుకా ణాల్లో కంది పప్పును ప్ర భుత్వం విక్రయించాల్సి ఉంది రాష్ట్ర ప్రభుత్వం కందిపప్పును సరఫరా చేయ డానికి టెండర్లను పిలిచిది. అయితే ఇప్పటివరకు ఈ టెండర్ల కార్యక్రమం ఖరారు కాలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నెల నుంచి కందిప ప్పు సరఫరా ఆగి పోయింది. కందిపప్పు సరఫరాకు కేంద్ర ప్రభుత్వం కడా సహకరించకపోవడంతో భవిష్యత్తులో రేషన్ షాపుల్లో కందిపప్పు సరఫరా ఉంటుందా లేదా అన్నది సందేహం గానే మారింది. కందిపప్పుకు బదులు రేషన్ షాపుల్లో రాగులు, జొన్నలు ఇవ్వాలని పౌరసరఫరాల శాఖ ప్రతిపాదిస్తుంది. అయితే వీటిని కొనుగోలు చేసే వారు కందిపప్పుతో పోల్చుకుంటే చాలా తక్కువ. కంది పప్పుకు ఉన్న డిమాండ్ రాగులు, జొన్నలకు లేదు. ప్రజలకు రాగులు జొన్నలు దీన్ని అలవాటు కూడా తప్పింది. దీంతో రాగులు, జొన్నలు సరఫరా చేసిన సగం వరకు కూడా వినియోగం కావడం లేదు. బహిరంగ మార్కెట్లో ప్రస్తుతం గతంలో 200 రూపాయలకు పైగా పలికిన సందర్భం కూడా ఉంది. అయితే ఇటీవల మార్కెట్లోకి కొత్త కందిపప్పు విడుదల కావడంతో ధరలు కాస్తతగ్గాయి. అయితే రేషన్ షాపుల్లో 67 రూపాయలకే కిలో కందిపప్పు వస్తుందందున బహిరంగ మార్కెట్ లో 120పైగా పెట్టి కదిపప్పు కొనుగోలు చేయ డానికి వినియోగదారులు విముఖత చూపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వమే ఎలాగైనా రేషన్ షాపుల ద్వారా కందిపప్పు ను సరఫరాచేయాలనికోరుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన కందిపప్పు సరఫరా హామీ అర్ధాంత రంగా ఆగిపో వడం పట్ల విని యోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సుపరిపాలన తొలి అడుగులోనే సూపర్ సక్సెస్ : దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**బి.కొత్తకోట/ములకలచెరువు, మేజర్ న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగు..ఇంటింటికి టీడీపీ" కార్యక్రమంలో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి బి. కొత్తకోట టౌన్ పాశ్యంవీధి మరియు ములకల చెరువు మండలం కదిరినాధునికోట గ్రామం చెన్నైగారిపల్లిలో సోమవారం జరిగిన కార్యక్రమం విజయవంతమైంది.ప్రజల నుండి ఆయనకు విశేష స్పందన లభించింది. ఏ గడపకు వెళ్ళినా మహిళలు ఘనంగా స్వాగతిస్తూ తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందుతు న్నాయని అధికారులు సైతం పథకాల పంపిణీలో సహకరిస్తు న్నారని చెప్పుకొచ్చారు.ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి ఇంటింటికి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ పథకాలుఅందుతున్నాయా లేదా అని పేరుపేరునా పలకరిస్తూ ఆప్యాయంగా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని అడిగి తెలుసుకున్నారు.ఈ సంద ర్భంగా వారితో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలో సూపర్ సిక్స్ అమలు చేస్తున్నా మని ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల పంపిణీలో ప్రభుత్వం మీ వెంట ఉందని సమస్యల పరిష్కారంలో ముందు ఉంటానని వారికి అభయమిచ్చారు. అనంతరం ఆయన విలేక రులతోమాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం రాష్ట్రం గత వైకాపా పాలనతో అప్పుల్లో ఉన్నా ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి గడపలో మహిళలు కర్పూర హారతులు, పూల వర్షంతో స్వాగతించారు.ఆయనవెంటబంగారు వెంకట రమణ,మస్తాన్‌రెడ్డి,దాదం లోకనాథరెడ్డి, దేరంగుల నారాయణ,చావిడి కిట్టన్న, మస్తాన్ రెడ్డి, మోటుకు శివ, సుబ్బారెడ్డి, దేవర శివారెడ్డి, సుబ్బన్న, చౌడప్ప,రవి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు, రెడ్డప్ప, రమణమూర్తి,ఎర్రగుడిసురేష్, కె.వి.రమణ, సుబ్బి నాయుడు,రాము,నాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# భర్తను హత్య చేసిన కేసులో భార్య అరెస్ట్

– మదనపల్లె డీఎస్పీ మహేంద్ర వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భర్త హత్య కేసులో నిందితురాలైన భార్యను తాలూకా పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ మేరకు సోమవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి మహేంద్ర, సిఐ కళా వెంకట్రమణలు నిందితురాలిని అరెస్ట్ చూపించారు.అరెస్టుకు సంబందించి డిఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ మదనపల్లె మండలం, కొత్తవారిపల్లి పంచాయతీ,రెడ్డిగానిపల్లెకు చెందిన వంకోల్ల చంద్రశేఖర్ (46) మద్యానికి అలవాటు పడి ఇంటిని పట్టించుకోకుండా జులాయిగా తిరిగేవాడు.దీంతో భార్య రమాదేవి కూలిపనులు చేసుకుంటూ ఇద్దరి పిల్లల్నీ పోషించుకుంటూ జీవనం చేసేది.ఈ క్రమంలో మరో వ్యక్తితో చనువుగా ఉంటూ వివాహేతర సంబంధం పెట్టుకుంది.కాగా మద్యం తాగి వచ్చిన భర్తతో తరచూ గొడవలు జరిగేవి.ఈ నేపథ్యంలో ఈ నెల 2 తేదీన తల్లికి వందనం డబ్బులను తీసుకున్న చంద్రశేఖర్ఇంట్లోఇవ్వకుండా తప్పతాగి వచ్చాడు. భార్యతో గొడవపడి తిరిగి మద్యం తాగేందుకు భార్యను నీళ్లు ఇవ్వమన్నాడు.ఇదే అదునుగా భావించిన రమాదేవి విషపూరితమైన నీళ్లను భర్తకు ఇచ్చింది.అతను మత్తులోకి జారుకున్న వెంటనే గొంతు నులిమి హత్య చేసింది.ఆ తర్వాత ఎవరికి అనుమానం రాకుండా మద్యం తాగి చనిపోయినట్లు నటించింది.అన్న అంత్యక్రియలకు హాజరైన మహేష్ కు వదినపై అనుమానం



రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విచారణలో భర్తను తానే హత్య చేసినట్లు రమాదేవి ఒప్పుకోవడంతో అరెస్టు చేశారు.అరెస్ట్ అనంతరం రిమాండుకు తరలిస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు.

## నవోదయం2.0 తో ప్రజల్లో చైతన్యం

సారా రహిత గ్రామాలుగా మారుద్దాం



**సంబేపల్లి మేజర్ న్యూస్:** నవోదయం 2.0 తో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో చైతన్యం తెచ్చి సారా రహిత గ్రామాలుగా మారుద్దామని ప్రోహిబిషన్అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గురు ప్రసాద్ తెలిపారు. సోమవారం శెట్టిపల్లి చిన్నబిడికి, దుద్యాల వడ్డేపల్లి గ్రామాలలో ప్రజల్లో చైతన్యం తెచ్చి గ్రీన్ విలేజ్ సారా రహిత గ్రామలుగా మార్చినట్లు తెలిపారు. నాటు సారా తయారీ అమ్మకాల వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తెచ్చినట్లు తెలియజేశారు మారని వారిపై బైండోవర్ కేసులు కూడా నమోదు చేసినట్లు తెలియజేశారు ప్రస్తుతం ఈ గ్రామాలలో సారా రహిత నిర్మూలన చేపట్టినట్లు తెలియ జేశారు ప్రజలు ఆర్థిక జీవనోపాధి కోసం ఎన్నో మార్గాలు ఉన్నాయని సారా వల్ల జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఓ. హుస్సేన్ భాష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షతో బౌద్ధులను అవమానించారు..బాస్ నాయకులు



**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలంలోని భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) నాయకులు సోమవారం తహసిల్దార్ ప్రదీప్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్షతో బౌద్ధులను అవమానించి – దురుసు ప్రవర్తనతో దళిత నేతల్ని గాయపరచి – బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేయించి, అప్రజాస్వామికంగా వ్యవహరించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహులు,మంత్రాల రమణ,డేగాని హరి, ,మధు,రెడ్డప్ప,విశ్వనాథ ,శంకర ,ప్రకాష్, వేమ నారాయణ,రామాంజులు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జేసీఆర్ తోనే తంబళ్లపల్లె అభివృద్ధి సాధ్యం

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి తమ్ముళ్ల పల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి తోనే సాధ్యమని పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర కొనియాడారు. సోమవారం ఆయన టిడిపి నాయకులతో కలిసి మండలంలోని గంగిరెడ్డిపల్లి పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రజల నుండి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు మీసాల భాస్కర్నాయుడు,చంద్రశేఖర్నాయుడు, మస్తాన్ రెడ్డి, మల్లికార్జున నాయుడు, చాంద్ బాషా, శ్రీనివాసులు, బాబా ఫక్రుద్దీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైల్వే కోడూరులో అమ్మ నాన్న ఇద్దరు కొడుకులు ఇదే ఇక్కడ రాజకీయం



### ఎమ్మెల్యే ఎవరో తెలియక ప్రజలు తికమక

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎవరో తెలియక ప్రజలు తికమక పడుతున్నారని అయితే అనుభవిస్తున్న వారిలో అమ్మ నాన్న ఇద్దరు కొడుకులు ఒక బామర్ది అని రైల్వే కోడూరు తాజా మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు అన్నారు. సోమవారం వైసీపీ అధిష్టానం ఏర్పాటు చేసిన చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు తెస్తూ ఐదు వారాల బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు ఇటీవల మృతి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పంజం సుకుమార్ రెడ్డి, గుంటు మడుగు సుధాకర్ రాజు, వల్లెపు రాజా, బత్తెన శశి కుమార్ రెడ్డి చిత్రపటాలకు పూలతో నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం చంద్రబాబు మేనిఫెస్టో కోడ్ ద్వారా డాక్యుమెంట్ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథరెడ్డి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాల ఇన్చార్జ్ సురేష్ బాబు కడప పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కొండూరు అజయ్ రెడ్డి లు మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు బాబు షూరిటీ, మోసం గ్యారంటీ మేనిఫెస్టో కార్యక్రమాన్ని ఇంటింటికి చేపట్టాలని ప్రతి ఒక్కరు ఈ కొన్ని స్కాన్ చేసిన చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ ఈ కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్క కుటుంబానికి ఎంత మోసం జరిగిందో గ్రామ స్థాయిలో ఉన్న ప్రజల ఇండ్ల వద్దకు వెళ్లి ప్రజలకు తెలియజేయాలని వారు సూచించారు. ప్రతి ఒక వైఎస్ఆర్సిపి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని రాబోయే కాలం వైసీపీదేనని వారు కార్యకర్తలకు మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబు రెడ్డి, వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, చెవ్వు శ్రీనివాసలరెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు యలగ చర్ల శివా ప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచ్ తోట శివ సాయి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ ఐదు మండలాల కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# మాదిగలకు మహాత్ముడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర,ఇంచార్జ్ దేనియల్ మాదిగలు ప్రశంస
- కుమారపురంలో ఘనంగా 31 ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : మాదిగ కులానికి మహాత్ముడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు వై.రవీంద్ర మాదిగ,జిల్లా ఇన్చార్జ్ కోట డేనియల్ మాదిగలు పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని కుమారపురం నందు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు,ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలకు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు ఆరేటి వాసు,వై.రాజా,టిడిపి నాయకులు రైస్ మిల్ శశికుమార్,జంగాల వెంకటరమణ,జీవి నాయుడు,బాలు తదితరులు హాజరయ్యారు.ఇందులో భాగంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించికేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రవీంద్ర మాదిగ,డేనియల్ మాదిగలు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో ఏబిసిడి వర్గీకరణ సాధించి మాదిగలకు గొప్ప బహుమతిని అందజేశారు.మందకృష్ణ మాదిగ పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ఆయన పోరాటాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ సైతం మెచ్చుకోవడం జరిగింద న్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మాదిగలంతా తమ హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు.అనంతరం టిడిపి నాయకులు జంగాల వెంకటరమణ,రైస్ మిల్ శశి కుమార్ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ ఆవశ్యకత గుర్తించి ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపి మాదిగలకు కానుక అందజేశారని,తన పోరాటాలతో మందకృష్ణ మాదిగ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరులో, సోమవారం, పట్టణంలో జూలై 9న దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని, కార్మికుల పోరాడే సాధించుకున్న, 29 చట్టాలను, కార్మికులకు వ్యతిరేకంగా, కేంద్ర ప్రభుత్వం, తెచ్చిన నాలుగు లేబర్ కో డులు రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో, ఎండిఓ ఆఫీస్ నుండి, టోల్గేట్ మీదుగా పట్టణంలో, లక్ష్మీ పేరడైజ్ నుండి, రైల్వే స్టేషన్ వరకు, భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, జెండా ఊపి ప్రారంభించారు.కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని, కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని , అవుట్ సోర్స్, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రైవేటీకరణ ఆపాలని, పని గంటల పెంపును ఉపసంహరించు కోవాలని, డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలి, 12 గంటలు వద్దు ఎనిమిది గంటలు ముద్దు, తొమ్మిది తేదీన సమ్మె జయప్రదం చేయండి, సిఐటియు జిందాబాద్, సోషలిజం వర్ధిల్లాలి, క్యాపిటలిజంనశించాలి, అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షు.లు సిహెచ్ చంద్రశేఖర్, మండల కార్యదర్శి, పి జాన్ ప్రసాద్. ఉపాధ్యక్షులు లింగాల .యానాదయ్య,యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, కనుపర్తికిరణ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు, వి సుబ్రహ్మణ్యం, డివిజన్ నాయకులు రమేష్, నారాయణ,విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ నాయకులు, హేమంతు, కుమార్ రాజా, వేణు, రాజు, అంకయ్య, ఎం సుబ్బరాయుడు, చంగయ్య, నరసింహ, గ్రామ సేవకుల, వీఆర్ఏ సంఘ, అధ్యక్ష కార్యదర్శులు, కనుపర్తి మణి, కలిసేట్టి లక్ష్మీకర్, కుమార్ ,ఈ,బలరాం, బుల్లేష్, సుబ్రహ్మణ్యం, త్రివేణి, యూనియన్ నాయకులు, పులగంటి శ్రీనివాసులు, ముత్యాల శ్రీనివాసులు, విజయ్, బిల్డింగ్ యూనియన్ నాయకులు, బండారు. రాజశేఖర్, ఆటో యూనియన్ నాయకులు, పాముూరు నవీన్, రాజేష్, గోవర్ధన్, కేశవులు, ప్రకృతి వ్యవసాయం నాయకులు, గోవిందు, సుబ్బ రాయుడు, చంగల్ రాయుడు. తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధితో ఉద్యాన తోటల పెంపకం

- జిల్లాలో 2700 ఎకరాలలో సాగు - రైతులు వివిధ రకాల పండ్లతోటలు పెంచుకోవాలి
- రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** రైతులకు ఉపాధి హామీతో ఉద్యాన తోటల పెంపకం చేపడుతున్నట్లు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం సంబేపల్లి మండలం మోటకట్ల రాము వంగిమళ్ళ వాండ్ల పల్లెలో రైతు వంగిమళ్ళ సురేష్ రెడ్డి పొలంలో డ్వామా పీడీ వెంకటరత్నం తో కలిసి కొబ్బరి మొక్కలు నాటి ఉద్యాన తోటల పెంపకాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 2700 ఎకరాలలో వివిధ రకాల ఉద్యాన తోటల పెంపకాన్ని ఉపాధి హామీతో రైతులు చేపడుతున్నట్లు తెలిపారు రాయచోటి నియోజకవర్గంలో సంబేపల్లి,చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, రాయచోటి మండలాలలో 1084 ఎకరాలలో చేపడుతున్నట్లుతెలిపారుసంబేపల్లి మండలం లో 232 ఎకరాలలో ఉద్యాన తోటల నమ్మ కంరైతులుచేపడుతున్నట్లు తెలియ జేశారు. రైతులు వ్యవసాయ విధానాల ద్వారా నష్టపోకుండా ఉద్యాన పంటలతో ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు తెలియజేశారు సురేష్ రెడ్డి కి చెందిన 1.34 ఎకరాలలో 80 టెంకాయ మొక్కలు వాడుతున్నట్లు తెలియజేశారు రైతులు మొక్కలు సంరక్షించుకుని ఉద్యాన తోటల ద్వారా ఆదాయాన్ని పెంచు కోవాలని తెలియజేశారు సాధారణంగా జిల్లాలో మామిడి తోటలు అధికంగా ఉన్నాయని మామిడి కాకుండా సపోటా దానిమ్మ టెంకాయ వివిధ రకాల పండ్ల తోటలను పెంచుకోవాలని రైతులకు తెలియజేశారు అనంతరం స్థానిక మాజీ ఎంపీటీసీ వంగిమళ్ళభూదేవమ్మ, ఆమె కుమా రుడు టిడిపి నాయకుడు శివప్రసాద్ రెడ్డిఇచ్చినవిందు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర ఏపిడి మధుబాబు మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి ఏపీఓ రెడ్డి జవహర్, శివప్రసాద్ రెడ్డి మాజీ సర్పంచ్ శశిధర్ రెడ్డి టిడిపి నాయకులు వేణుగోపాల్ నాయుడు దేవపట్ల ప్రతాప్ రెడ్డి వెంకటేశ్వర్లు నాయుడు చంద్రబాబు నాయుడు సుబ్బరాజు యాదవ్ శేఖర్ రెడ్డి రామకృష్ణ ఉపాధిహామీ ఈసీ వెంకటపతి టెక్నికల్ అసిస్టెంట్లుపలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు భరోసానిచ్చిన నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

- కొనియాడిన వీహెచ్ పీఎస్ నాయకులు మౌలాలి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపు కున్నారు.సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు మౌలాలి ఆధ్వర్యంలో స్థానిక మిషన్ కాంపొండులోని శాంతి సదన్ ఎదుట ఈ కార్యక్రమం జరిగింది.దశాబ్దాలపాటు సంఘ సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసి దళిత సామాజిక వర్గ సమస్యలను తనభుజాన వేసుకొని వారి గుర్తింపు కొసం వృద్ధులు,వితంతువులు,వికలాంగుల ఆత్మ బంధు ఆరోగ్యశ్రీ ప్రదాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు సందర్భంగా 31 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్నిఘనంగాజరుపుకోవడంజరిగిందన్నారు. అలాగే వృద్ధుల కు, వికలాంగులకు మిఠాయిలు పంచి పెట్టడంతోపాటు శాంతి సదన్ వృద్ధులకు చీరలు,బియ్యం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మౌలాలి, వెంకటరమణనాయుడు, ఐటీయూసీ నాయకులు కృష్ణమూర్తి, పెద్దన్నలు మాట్లాడుతూ వికలాంగులకు, వితంతు వులకు ఎమ్మార్పీ ఎస్ కు గత 30 సంవత్సరాలుగా ఎనలేని సేవలు చేస్తూ ఎస్.సి వర్గీకరణ సాధించిపెట్టిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు.జాతికి గౌరవం తీసుకొచ్చిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే ఆయన మందకృష్ణ మాదిగ మాత్రమేన న్నారు.నేడు వికలాంగులకు6వేలు,15వేలు,10వేలరూపా యలు పించను అందుతొందంటే అ ఘనత అయన దేనని,ఈసందర్భంగాఅయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలుతెలిపారు.వికలాంగుల హక్కుల పోరాట సమితినాయకులు జి.కృష్ణమూర్తి, వెంకటరమణనాయుడు,నరసిం హులు, పెద్దన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రవి, జిల్లాఇంచార్జిడేనియల్మా దిగ,ఎంఎస్పి అధ్యక్షులువాసు,కవిత,మల్లమ్మ,చిన్నక్క, మంజుల, ఈశ్వరి, థామస్,రెడ్డయ్య శెట్టి,వెంకటపతి, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, వికలాంగులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



# గౌతమ బుద్ధుని తలనరికిన ఘటన నిందితులను అరెస్ట్ చేయాలి



– నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్పీపై చర్యలు తీసుకోవాలి – బాస్ నాయకులు డిమాండ్

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తథాగతుడు గౌతమ బుద్ధుని తలనరికిన ఉన్మాద దుర్ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని బాస్ రాష్ట్ర అధ్యక్షులు గణపతి డిమాండ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు బి.కొత్తకోట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,అనంతరం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల వివక్షతో బౌద్ధులను అవమానించడమే కాకుండా దురుసు ప్రవర్తనతో దళిత నేతల్ని గాయపరచి,బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేయించిన అన్నమయ్య జిల్లా ఎస్పీపై తగు చర్యలు ప్రభుత్వం తీసుకోవాలన్నారు.ఈ విషయంపైన త్వరలో ఛలో మదనపల్లి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.అంకిశెట్టిపల్లి గ్రామంలో ఉన్న బుద్ధుని కొండపై,గతంలో గౌతమ బుద్ధుని మూడు విగ్రహాలను, సీసీ కెమోరాలను,వాటర్ పైపులైన్ ను ధ్వంసం చేశారు.దీనిపై మదనపల్లె రూరల్ పోలీస్ స్టేషన్ నందు రెండు కేసులు నమోదయ్యాయన్నారు.ఈ కేసులపై పోలీసులు సరిగ్గా స్పందించక పోవడంతో,ఉన్మాదులు మరింత బరితెగించి,ఇప్పుడు నాలుగోసారి బుద్ధుని మరో విగ్రహాన్ని ధ్వంసం చేశారని విమర్శించారు.నిలువెత్తు పీఠంపై నుండి భగవాన్ బుద్ధుని విగ్రహాన్ని కిందకు తోసేసి, ధ్వంసం చేసి తంగళాన్ సినిమాలో లాగా మొండెం నుండి తలను వేరుచేసి,తలను చేతిలో ఉంచి, అమానుషంగా ప్రవర్తించారన్నారు.ఈ దుర్ఘటనపై స్థానిక పోలీసు అధికారుల స్పందన ఏమాత్రం సమంజసంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మదనపల్లె తాలూకా సీఐ నిందితులకు అమ్ముడుపోయి,కేసును తప్పుదోవ పట్టించడమే కాకుండా కేసును నీరుగార్చేం దుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.అక్కడి బౌద్ధులు అంబేద్కరిస్టులు చేపట్టిన ఆందోళనపై జిల్లా ఎస్పీ అప్రజా స్వామికంగా వ్యవహరిస్తున్నారు. దీక్షకు నాయకత్వం వహించిన బౌద్ధ ఉపాసకులు పీటీయం శివప్రసాదును వెంటనే అరెస్టు చేసి,దీక్ష శిభిరం ధ్వంసం చెయ్యమని ఆదేశాలుఇవ్వడంతోరెచ్చిపోయినపోలీసులు ,శివప్రసాదుని రిక్వెస్ట్ మీద వన్ టౌన్ పోలీస్ స్టేషనుకు పిలిపించి సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ ఎస్పై ఛాంబర్ లో నిర్బంధించడాన్నీ అప్రజాస్వామిక చర్య అని దుయ్యబట్టారు.పోలీస్ స్టేషన్లో దురుసు ప్రవర్తనతో శివప్రసాద్ కాలికి గాయం అయ్యేలా పోలీసులు ప్రవర్తించారని,అందుకు తగిన మూల్యం పోలీసులు చెల్లించుకోక తప్పదన్నారు.కావున అన్నమయ్య జిల్లా ఎస్పీ అప్రజాస్వామిక,అవినీతి చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమేస్పందించి,విచారణచేసి,తగుచర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. లేనిపక్షంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ చర్యలకు నిరసనగా చేపట్టే ఛలో మదనపల్లె కార్యక్రమానికి పిలిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాస్ జిల్లా కార్యదర్శి సింగన్న మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్,మండల అధ్యక్షులు పలక వెంకటేష్,తాలూకా ఉపాధ్యక్షులు మాధవ, సొట్ట గంగాద్రి,సురేష్,జయన్న తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుని తలనరికిన ఘటన విచారణకు దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలి

– బహుజన సేన అధ్యక్షులు శ్రీచందు డిమాండ్






**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తథాగతుడు గౌతమ బుద్ధుని తలనరికిన ఉన్మాద దుర్ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని బహుజన సేన అధ్యక్షులు శ్రీ చందు డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని ఎస్టియు భవన్ నందు పలు రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలతో కలసి,ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల వివక్షతో బౌద్ధులను అవమానించడమే కాకుండా దురుసు ప్రవర్తనతో దళిత నేతల్ని గాయపరచి, బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేయించిన అన్నమయ్య జిల్లా ఎస్పీపై తగు చర్యలు ప్రభుత్వం తీసుకోవాలన్నారు.ఈ విషయంపైన త్వరలో ఛలో మదనపల్లి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.అంకిశెట్టిపల్లి గ్రామంలో ఉన్న బుద్ధుని కొండపై, గతంలో గౌతమ బుద్ధుని మూడు విగ్రహాలను,సీసీ కెమోరాలను,వాటర్ పైపులైన్ ను ధ్వంసం చేశారు.దీనిపై మదనపల్లె రూరల్ పోలీస్ స్టేషన్ నందు రెండు కేసులు నమోదయ్యాయన్నారు.ఈ కేసులపై పోలీసులు సరిగ్గా స్పందించక పోవడంతో, ఉన్మాదులు మరింత బరితెగించి,ఇప్పుడు నాలుగోసారి బుద్ధుని మరో విగ్రహాన్ని ధ్వంసం చేశారని విమర్శించారు.నిలువెత్తు పీఠంపై నుండి భగవాన్ బుద్ధుని విగ్రహాన్ని కిందకు తోసేసి,ధ్వంసం చేసి తంగళాన్ సినిమాలో లాగా మొండెం నుండి తలను వేరుచేసి,తలను చేతిలో ఉంచి,అమానుషంగా ప్రవర్తించారన్నారు.ఈ దుర్ఘటనపై స్థానిక పోలీసు అధికారుల స్పందన ఏమాత్రం సమంజసంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మదనపల్లె తాలూకా సీఐ నిందితులకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు.అక్కడిబౌద్ధులుఅంబేద్కరిస్టులుచేపట్టిన ఆందోళనపై జిల్లా ఎస్పీ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు. దీక్షకు నాయకత్వం వహించిన బౌద్ధ ఉపాసకులు పీటీయం శివప్రసాదును వెంటనే అరెస్టు చేసి,దీక్ష శిభిరం ధ్వంసం చెయ్యమని ఆదేశాలు ఇవ్వడంతో రెచ్చిపోయిన పోలీసులు, శివప్రసాదుని రిక్వెస్ట్ మీద వన్ టౌన్ పోలీస్ స్టేషనుకు పిలిపించి సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ ఎస్పై ఛాంబర్ లో నిర్బంధించడాన్నీ అప్రజాస్వామిక చర్య అని దుయ్యబట్టారు.పోలీస్ స్టేషన్లో దురుసు ప్రవర్తనతో శివప్రసాద్ కాలికి గాయం అయ్యేలా పోలీసులు ప్రవర్తించారని,అందుకు తగిన మూల్యం పోలీసులుచెల్లించుకోక తప్పదన్నారు.తదుపరి సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా వచ్చి,వారిని విడిపించి, బయటకు తీసుకెళ్లారన్నారు.అన్నమయ్య జిల్లా ఎస్పీపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి,విచారణ చేసి,తగు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.లేనిపక్షంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ చర్యలకు నిరసనగా చేపట్టే ఛలో మదనపల్లె కార్యక్రమానికి పిలిపిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యనమల సుదర్శనం, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు,సిపిఎం పట్టణఅధ్యక్షులుప్రభాకర్,బహుజన్‌సమాజ్‌పార్టీ బాలాజీ, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర నాయకులు కెవి రమణ, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు,బీసీ హక్కుల పోరాటసమితిబోడెంరాజశేఖర్,గిరిజనసమాఖ్య అధ్యక్షులు కోనేటి దివాకర్ రావు,వాల్మీకి సంఘం నాయకులు సద్దల జయసింహా,చేనేతసంఘనాయకులు నాగరాజు, మైనారిటీ నాయకులు నూర్ ఆలం,కురబ సంఘ నాయకులు శివకుమార్, సంఘ ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.